

- ఘనంగా భోగి పండుగ
- నేడు సంక్రాంతి పర్వదినం
- పిండి వంటల ఘుమఘుమలు
- ప్రతి ఇంటా రంగవల్లుల శోభ

పల్లె లోగిళ్లలో సంక్రాంతి సందడి



ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): రంగవల్లులు.. గొబ్బెమ్మలు.. గాలి పటాలు.. నోరూరించే పిండి వంటల ఘుమఘుమలు.. హరిదాసు పాటలు.. బసవన్న ఆటలతో పల్లెల్లో సం క్రాంతి సందడి నెలకొన్నది. సెలవులు రావడంతో ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. మూడు రోజులు సంబరాలు చేసుకునేందుకు అందరూ సిద్ధమవుతున్నారు.

పల్లె, పట్టణ వీధులకు కొత్త సంబరాలను తెచ్చే సంక్రాంతి పండుగ రానేవచ్చింది. సోమవారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ముందు ముగ్గులు వేసి వాటి మధ్య గొబ్బిళ్లను ఉంచారు. నవధాన్యాలతో ప్రత్యేకపూజలు చేపట్టారు. నేడు మకర సం క్రాంతి, రేపు కనుమ కావడంతో ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా ఇప్పటికే స్వగ్రామాలకు చేరారు. పండుగకు ముందు రెండ్రోజులు రెండో శనివారంతో పాటు ఆదివారం తోడవ్వడంతో పట్టణంలో ఉన్న వారంతా ముందుగానే పల్లె బాట పట్టారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు.



రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

• పిండి వంటలు..

సంక్రాంతి అనగానే సకినాలు, గారెలు, అరిసెలు, లడ్డూలు వంటి పిండి వంటలను ఆస్వాదించాల్సిన పండుగ. అందరిళ్లలో సకినాల ఘుమఘుమలు వెదజల్లుతాయి. ఉమ్మడి కుటుంబాల్లోనైతే పది రోజుల ముందు నుంచే పిండి వంటల సందడి కనిపించింది. ఏ ఇళ్ల తలుపు తట్టినా పిండి వంటల తయారే దర్శనమిచ్చింది. నెలల తరడి నిల్వ చేసుకునే స్థాయిలో అప్పాలను సిద్ధం చేసుకున్నారు.



• ఎటూ చూసినా పండుగ శోభ..

భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో ఇళ్ల ముంగిట ముత్యాల ముగ్గుల సొబగులను చూడాల్సిందే. ముగ్గుల నడుమ ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలు, రేగుపళ్లు, నవధాన్యాలు, గరిక పోసలు, పూలను అందంగా అలంకరిస్తారు. ఈ క్రమంలో మార్కెట్‌లో రంగుల దుకాణాలు వెలిశాయి. చిన్నారుల కోసం ఆకర్షణీయమైన పతంగులు తీసుకు వచ్చారు. బస్టాండ్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో రద్దీ బాగా పెరిగిపోయింది. మూడు రోజుల ముందు నుంచి పాఠశాలలకు సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఇంటికి చేరుకున్నారు. గ్రామంలోని మిత్రులతో కలిసి సందడి చేస్తున్నారు.

సంప్రదాయాలను కాపాడుకోవాలి..

- అరుణ, డీఏవో, ఆసిఫాబాద్



సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పూర్వీకులు మనకు పండుగలను ఏవిధంగా సాంప్రదయ బద్దంగా నిర్వహించుకోవాలో సూచించారు. భావితరాలకు పండుగల విశిష్టతను తెలియజేయాలి. సొంత ఊరిలో కుటుంబసభ్యుల మధ్య పండుగను జరుపుకోవడం సంతృప్తినిస్తుంది.

పిండి వంటలు ఎంతో ఇష్టం..

- శకుంతల, జీసీడీవో, ఆసిఫాబాద్



సంక్రాంతి వచ్చిందంటే చాలు పిండి వంటలపై దృష్టి సారిస్తాను. రకరకాల పిండి వంటలు చేయడం ఎంతో ఇష్టం. తయారు చేసిన పిండి వంటలను మేమే తినకుండా బంధువులకు, ఇరుగు పొరుగు వారికి అందజేస్తాను.

గణతంత్ర వేడుకులకు జిల్లా మహిళలు



పొర్తెట్టి శ్రీదేవి | జయంతి రాణి

బెజ్జూరు/కౌటాల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): దేశరాజధాని ఢిల్లీలో ఈ నెల26న జరగనున్న గణతంత్ర వేడుకలకు బెజ్జూరు మండలానికి చెందిన జిల్లా మహిళాసమాఖ్య అధ్యక్షురాలు పొర్తెట్టి శ్రీదేవి, కౌటాల మండలం పార్డి గ్రామానికి చెందిన అంగన్ వాడీ టీచర్ సర్దార్ జయంతి రాణికి ఆహ్వానం దక్కింది. గణతంత్ర వేడుకల కోసం దేశవ్యాప్తంగా వెయ్యి మంది ప్రత్యేకఅతిథులను ఎంపికచేయగా రాష్ట్రంనుంచి 31మంది ఉండగా, రక్షణ మంత్రిత్వశాఖ మరో 41మంది అతిథుల పేర్లను విడుదల చేసింది. స్వర్ణిమ్ భారత్ ఈ ఆర్కిటెక్ట్‌లో ప్రముఖులు పీఎం యశస్వి స్కీం సహకారంతో వివిధరంగాల్లో అత్యుత్తమ ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాలను ఉత్తమంగా ఉపయోగించుకన్న వారిని అతిథులుగా ఎంపికచేశారు. గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన శ్రీదేవికి, కౌటాల మండలంలోని పార్డి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ సర్దార్ జయంతిరాణికి అవకాశం దక్కడంతో ఆయా మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేట్నూర్‌లో ముగిసిన కబడ్డీ టోర్నమెంట్

సిర్పూర్(యు), జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేట్నూర్‌లో జైఆదివాసీ యూత్, గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. రెండు రోజులుగా జరిగిన కబడ్డీ పోటీల్లో ఉమ్మడి జిల్లాతోపాటు మహారాష్ట్ర నుంచి జట్టులు పాల్గొన్నాయి. కేడీజీ మహారాష్ట్రకు చెందిన జట్టు మొదటి బహుమతి గెలవగా, రెండో బహుమతి గోండ్వానా పంజా జట్టు గెలుచుకుంది. గ్రామస్థులు, యూత్ సభ్యులు గెలుపొందిన జట్లకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ ఆర్క నాగోరావు, గ్రామస్థులు మడావి బొజ్జీరావు, యూత్ అధ్యక్షుడు ఆత్రం చతుర్షావ్, తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన కబడ్డీ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న గ్రామస్థులు, యూత్ సభ్యులు

మాజీఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

పెంచికలపేట, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రగుంట గ్రామస్థులు, నాయకులు మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. కోనేరుకోనప్ప సహకారంతో గ్రామానికి బ్రిడ్జి మంజూరై పనులు పూర్త య్యాయన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, తిరుపతి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

పెంచికలపేట, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మహిళలకు సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు కాంగ్రెస్‌నాయకుడు రాచకొండ శ్రీవర్ధన్ తెలిపారు. గెలుపొందిన వారికి ఎస్సై కొమురయ్య బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాంచందర్, నాయకులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు

దహెగాం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎస్సై రాజు అన్నారు. సోమవారం మండలంలోని లగ్గాం, ఒడ్డుగూడ, దహెగాం-కాగజ్‌నగర్ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలు నడిపే వారు ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

పెంచికలపేట, జనవరి 13(ఆంధ్రజ్యోతి): యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్సై కొమురయ్య అన్నారు. సోమవారం చెడ్వాయి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామయువకులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

బెజ్జూరు, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన కావిడే సుమలతకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సోమవారం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజారాం, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

• జంగుబాయి క్షేత్రంలో పూజలు • జోడేఘాట్‌ను పర్యాటక కేంద్రంగా మారుస్తామని హామీ

ఆసిఫాబాద్ రూరల్/కెరమెరి/రెబ్బెన, జనవరి 13:(ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సోమవారం జిల్లాలోని పలుప్రాంతాల్లో రూ.6.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆదివారం రాత్రి రెబ్బెన మండలం గోలేటిలోని సింగరేణి గెస్ట్‌హౌజ్‌కు చేరుకున్న మంత్రికి కాంగ్రెస్‌శ్రేణులు స్వాగతం పలికాయి. సోమవారం ఉదయం కలెక్టర్ వెంకటేష్‌దోత్రే ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెబ్బెన, ఆసిఫాబాద్, కెరమెరి మండలాల్లో ఆరుకోట్ల పైచిలుకు పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రెబ్బెనమండలం గంగాపూర్ రూ.10లక్షలతో నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయఆర్చ్ పనులకు శంకుస్థాపన, ఆసిఫాబాద్ పట్టణం లోని జన్కాపూర్‌లో రూ.1.35కోట్లతో బాల సదన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం రూ.19లక్షలతో నిర్మించిన ఆదర్శ అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించారు. వాంకిడి మండలం కేజీబీవీ పాఠశాలను జూనియర్ కళాశాలను ఉన్నతీకరించారు. కెరమెరి మండలం జోడేఘాట్‌లో పర్యాటక అభివృద్ధికి రూ.4.96కోట్లతో చేపట్టనున్న పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి, కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో కలిసి అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీఅధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నియోజకవర్గపార్లమెంట్ ఇన్‌చార్జి సుగుణక్క, శ్యాం నాయక్, భాస్కర్, బాలేష్‌గౌడ్, చరణ్, శ్యాం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాకేంద్రంలోని మెడికల్ కాలేజీకి ఉచితబస్సు సౌకర్యం, డైట్‌కాలేజీలో అధ్యాపకుల నియామకం, అడ్మిషన్లు జరిపించి ఈ సంవత్సరం విద్యాబోధన చేపట్టాలని కోరుతూ మంత్రికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో మంత్రి తన పర్యటనను వేగంగా జరిపారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి..

జిల్లాకేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క బైక్‌ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. భద్రత మాసోత్సవాలు ఒకనెలకు మాత్రమే పరిమితం కాదని నిరంతరం నిబంధనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క

ప్రకృతి ఆదివాసీలకు దైవం..

ప్రకృతి ఆదివాసీలకు దైవం అని మంత్రి సీతక్క అన్నారు. కెరమెరి మండలంలో కొలువైన జంగుబాయి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. గిరిజన సంప్రదాయ పద్ధతిలో దుస్తులు ధరించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆత్రం సుగుణ అందరినీ ఆకట్టుకున్నారు. అమ్మవారి గుహలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దీపం రూపంలో ఉన్న అమ్మను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రూ.50లక్షలతో జంగుబాయి క్షేత్రంలో మౌళిక వసతులు కల్పిస్తామని హామీఇచ్చారు.

జోడేఘాట్‌ను సందర్శించిన మంత్రి..

కుమరం భీం పోరుగడ్డ అయిన జోడేఘాట్‌ను పర్యాటకకేంద్రంగా మారుస్తామని సీతక్క అన్నారు. సోమవారం కెరమెరి మండలంలోని జోడేఘాట్‌ను సందర్శించారు. భీం విగ్రహానికి పూల మాలలు, సమాదివద్ద పుష్పాంజలి ఘటించారు. భీంవర్ధంతిని ప్రభుత్వం అధికారి కంగా నిర్వహిస్తుందన్నారు. అనంతరం ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ చేశారు.



ఆదివాసీ గిరిజనుల సంప్రదాయ చీరకట్టులో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కోవలక్ష్మి



కెరమెరి: జంగుబాయి క్షేత్రం వద్ద ఆదివాసీ పెద్దలకు మర్యాదపూర్వకంగా నమస్కరిస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కోవ లక్ష్మి



కెరమెరి: జంగుబాయి క్షేత్రం వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

గుడ్లబోరిలో పత్తి దగ్ధం

కౌటాల, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడ్లబోరి గ్రామానికి చెందిన మారుతి ఇంట్లో నిలువ ఉంచిన పత్తి ప్రమాదవశాత్తు సోమవారం నిప్పంటుకుని దగ్ధమైంది. మారుతి తండ్రి చరణ్ దాస్ ఆదివారం రాత్రి మృతిచెందగా కుటుంబీకులందరూ అంత్యక్రియలకు వెళ్లారు. అంత్యక్రియలు పూర్తి చేసుకుని ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఉన్న 20క్వింటాళ్ల పత్తికి ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. కాలుతున్న పత్తిని గమనించిన కుటుంబీకులు, స్థానికులు వెంటనే మంటలను ఆర్పారు. అప్పటికే పదిక్వింటాళ్ల పత్తి కాలిపోయింది. ఒక దిక్కు ఇంటిపెద్ద మృతి చెందడం, మరోపక్క ఇంట్లో ఉన్న పత్తి కాలిపోవడంతో కుటుంబీకులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ప్రమాదవశాత్తు పంచాయతీ ట్రాక్టర్ బోల్తా

చింతలమానేపల్లి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని రుద్రపూర్‌లో సోమవారం చెత్తసేకరించిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ డంపింగ్ యార్డులో చెత్త ఖాళీచేసే క్రమంలో ఒక్కసారిగా బోల్తాపడింది. ట్రాక్టర్‌డ్రైవర్ హనుమంతు వెంటనే గమనించి పక్కకు దిగడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

తిర్యాణి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): అనిల్ యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో చేపట్టడం అభినందనీయని కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు సాగర్ అన్నారు. సోమవారం మండలంలోని బుగ్గ రామన్న గ్రామంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, వెంకటేశం, సాయికిరణ్, హరీష్‌కుమార్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటరమణ రెడ్డి, వినాయక్‌రావు, వెంకన్న, శంకర్, అబ్దుల్ హకీం, భీం రావు తదితరులు పాల్గొన్నారు.

ఐదో తరగతిలో ప్రవేశానికి ఉపాధ్యాయుల ప్రచారం

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం 5వ తరగతిలో ప్రవేశాలతోపాటు 6,7,8,9 లలో బ్యాక్‌లాక్ ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. సొసైటీ ఆదేశాల మేరకు సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యా యులు సోమవారం సింగరావుపేట, ఈదులవాడ, బూర్గుడగ్రామాల్లో ప్రచారం నిర్వహిం చారు. ఫిబ్రవరి1 చివరి తేది అని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్న, రమేష్, సంపత్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

17న జగద్గురు నరేంద్రచార్యాజీ మహరాజ్ పాదుక దర్శనం

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం లోని ప్రేమలాగార్డెన్ సమీపంలో ఈనెల17న నిర్వహించే జగద్గురు నరేంద్రచార్యాజీ మహరాజ్‌పాదుక దర్శనాన్ని విజయ వంతం చేయాలని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు చెందన్‌కాడే బాలాజీ, జిల్లా నిరక్ష దీలిప్ గాయక్వాడ్, ధర్మక్షేత్ర ప్రముఖులు పండరి చాప్లే కోరారు. పాదుకా దర్శనంతో పాటు ఉపాక్ దీక్ష కార్యక్రమం చేపడుతున్నట్లు వారు పెర్కొన్నారు. కార్యక్రమం అనంతరం అరుగురు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

సిర్పూర్(యు)లో 12.4డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏజెన్సీ మండలాలు చలికి వణికి పోతు న్నాయి. సోమవారం సిర్పూర్(యు) మండలంలో అత్యల్పంగా 12.4డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. తిర్యాణి మండలం గిన్నెధరిలో 12.7, తిర్యాణిలో 13.1, కెరమెరిలో 14.1, కెరమెరి మండలం ధనోరలో 14.3 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి నుంచి ఉపశమనం పొందేందుకు ఏజెన్సీ గ్రామాల ప్రజలు చలిమంటలు కాగుతున్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి



పట్టుకున్న నిందితులతో పోలీసులు

జైపూర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కిష్టాపూర్ గ్రామ శివారులో కోడి పందేలు ఆడుతున్న స్థావరంపై సోమవారం దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 43,220 నగదు, రెండు కార్లు, మూడు బైకులు, రెండు కోడికత్తులు, 8 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ముస్కుల అనిల్‌రెడ్డి, ఎం.కిశోర్‌రెడ్డి, దాసరి మనోహర్, చందుపట్ల తిరుపతిరెడ్డి, చిగురు రమేష్, బీముని కృష్ణ, కామెర అభిలాష్, చిగురు కమ్మరాజు, వెలుపుల రాజు, ఎం.రవీందర్‌రెడ్డి, ఎన్‌రెడ్డి రాజేష్, బాలబద్ర కార్తీక్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా కోడి పందేలు, పేకాట ఆడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

నలుగురి బైండోవర్

కన్నెపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): గతంలో కోడి పందేలు నిర్వహించిన గొలుసుల మహేందర్, కారెం రాజేష్, బాగాల మల్లేష్, గాజిరెడ్డి వెంకటేష్‌లను సోమవారం డిప్యూటీ తహసీల్దార్ జోగయ్య ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ గంగారాం తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఎవరైనా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

టేకు దుంగలు పంపిస్తానని మోసం

మంచిర్యాల క్రైం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం కాలేజీ రోడ్డులో గల శ్రీవెంకటేశ్వర సామిల్ ఓనర్ తాటికొండ మల్లేష్ రూ.30 వేలు మోసపోయాడు. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం గత నెల 25న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి పర్మిట్ గల టేకు దుంగలను పంపిస్తానని, రూ.30 వేలు ఫోన్ పే చేయాలని నమ్మించడంతో ఫోన్‌పే చేశాడు. దుంగలు పంపకపోవడంతో ఫోన్ చేయగా రేపు, మాపంటూ ఇంతకాలం పేర్కొంటూ వచ్చాడు. ఇటీవల ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో మోసానికి గురయ్యానని తెలిపాడు. అతని కూతురు శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



విజేతకు ట్రోఫీ అందిస్తున్న ఎస్ఐ, ట్రస్టు చైర్మన్

గర్మిళ్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): దుర్గం పోషం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బైపాస్‌రోడ్డులోని డీఆర్ బాక్స్ క్రికెట్‌లో నిర్వహించిన టోర్నమెంట్ సోమవారం ముగిసింది. 32 జట్లు పాల్గొనగా ఫైనల్‌లో మీజాహూర్ జట్టు విజయం సాధించగా అశ్విక్ 11 జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ.7,500, రన్నర్ జట్టుకు రూ.3,500లతోపాటు ట్రోఫీని ఎస్ఐ ప్రవీణ్ అందించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ట్రస్టు చైర్మన్ రాజేష్, కౌన్సిలర్ మాధవి, శ్రీనివాస్ విశిష్ట, పాల్గొన్నారు.

ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

కాసిపేట, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సోమగూడెంలోని వై జంక్షన్ వద్ద పోలీసులు సోమవారం ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేశారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మంచిర్యాల బెల్లంపల్లి జాతీయ రహదారి సోమగూడెం మధుర హోటల్ వై జంక్షన్ వద్ద తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల నివారణకు హెచ్చరిక సూచిక బోర్డులతో పాటు రెడ్‌సిగ్నల్, రేడియం లైట్లను ఏర్పాటు చేశామన్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు బారికేడ్లను, జీబ్రా లైన్లను ఏర్పాటు చేశామన్నారు. వైజంక్షన్ వద్ద జాగ్రత్తగా రోడ్డు దాటాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేయాలని కోరామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

హాజీపూర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నబ్బెపల్లి గ్రామ శివారులో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో దాడి చేసి నలుగురిని పట్టుకోగా ఇద్దరు పారిపోయినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.41,150 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అనారోగ్యంతో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మృతి



రాజమల్లయ్య (ఫైల్)

లక్సెట్టిపేట, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్తె రాజమల్లయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. లక్సెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా 1999 నుంచి 2002వరకు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేశారు. దండేపల్లి మండలం కన్నెపల్లి సర్పంచ్‌గా కొనసాగారు. ఆయన మృతి పట్ల నాయకులు, ప్రస్తుత మార్కెట్ కమిటీ పాలకవర్గం సంతాపం తెలిపారు.

కంటి అద్దాల పంపిణీ



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వినోద్ సతీమణి

నెన్నెల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): గంగారం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జాడి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి అద్దాల పంపిణీలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొన్నారు. కంటి అద్దాలను ఆయన సతీమణి రామ, నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నెలలో మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పేదలకు మేలు జరిగిందన్నారు. మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న, డీసీసీ మెంబర్ గట్టు బాణేష్, మల్లిక, మల్లాగౌడ్, మాజీ సర్పంచులు, కాసిపేట మండల అధ్యక్షుడు ప్రదీప్, యూత్ వైస్ ప్రెసిడెంట్ జలీల్, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా ప్రభుత్వ పాఠశాల

- తాగునీటికి ఇబ్బందులు..
- నిరుపయోగంగా మరుగుదొడ్లు
- కాలకృత్యాలకు బయటకు వెళ్తున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు



సిర్పూర్(టి)లోని జిల్లా పరిషత్ పాఠశాల

6నుంచి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు..

మొత్తం విద్యార్థులు	720 మంది
బాలికలు	250 మంది
బాలురు	470 మంది



నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకులు

సిర్పూర్(టి), జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఉన్నతపాఠశాలలో విద్యార్థులు కనీససౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం గ్రూపులలో బోధన జరుగుతోంది. ఈ పాఠశాలలో తరగతి గదులు, ఉపాధ్యాయులు ఉన్నా ఇతర సౌకర్యాలు కరువయ్యాయి. ప్రధానంగా బాలికల కోసం మరుగుదొడ్లు, వాటర్ సప్లయి, స్కావెంజర్ వంటి ప్రధాన సౌకర్యాలు లేకపోవడంతో బాలికలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇక బాలురు మరుగుదొడ్ల నిర్వహణ సౌకర్యం లేకపోవడంతో బయటకు వెళ్లి అవసరాలను తీర్చుకుంటున్నారు. దీంతోపాటు మధ్యాహ్న భోజనం సమయంలో వాటర్‌ట్యాంక్‌లో మిషన్‌భగీరథ వాటర్ సప్లయి లేక పోవడంతో విద్యార్థులు ఇళ్ల నుంచే తాగునీటిని బాటిళ్లలో తెచ్చుకుంటున్నారు. పాఠశాలకు ప్రహరీ, ప్రధానగేటు లేకపోవడంతో రాత్రివేళ్లలో పాఠశాల మైదానంలో మందు బాబులు, జూదం ఆడేవారు అడ్డా వేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. దీంతో పాటు ప్రత్యేకంగా బాలికల కోసం మరుగుదొడ్ల నిర్మించాలని, ఒక స్కావెంజర్‌ను నియమించాలని మండలవాసులు కోరుతున్నారు.



వినియోగంలో లేని మరుగుదొడ్లు, మూత్రశాలలు

సెలవులయ్యే సరికి పనులు చేయిస్తాం..: సదాశివుడు, ప్రధానోపాధ్యాయుడు

పాఠశాలలో బాలురు, బాలికల మరుగుడ్ల నిర్వాహణ, వాటర్ ట్యాంకుకు నీటి సరఫరా సక్రమంగా లేని మాట వాస్తవమే. ప్రభుత్వం ఇటీవల పారిశుధ్య పనులను విద్యా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టాలని ఆదేశించింది. ఇందు కు సంబంధించి కమిటీని ఏర్పాటు చేసి వారి సూచన మేరకు పనులను చేయిస్తాం. దీనికి ఖర్చులకు నెలకు రూ.15 వేల నిధులు మం జూరయ్యాయి. కాని ఇంత పెద్ద పాఠశాలలో అవి ఏమాత్రం సరిపోవు. విద్యా ర్థుల ఇబ్బందులు వాస్తమే. సంక్రాంతి సెలవులలో ప పనులు పూర్తి చేయించేందుకు కృషి చేస్తా.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

బెజ్జూరు, జనవరి 13(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలోని లంబాడీగూడ గ్రామానికిచెందిన కార్యకర్త ముడిమడుగుల అంకయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని సోమవారం మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలపారు.

కంటి వైద్య శిబిరం

గర్మిళ్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ లైన్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు మేల్వింగ్‌జోన్స్ జన్మదినం సందర్భంగా సోమవారం ఆనంద నిలయం వృద్ధాశ్రమంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్ 30 మంది వృద్ధులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, అద్దాలు అందించారు. ఆరుగురిని ఆపరేషన్ల కోసం గుర్తించారు. ప్రోగ్రాం చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, అధ్యక్షుడు బాల్మోహన్, సభ్యులు వనియ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మహేందర్, సదానందం, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్ద దేవుడి ఉత్సవాలు



పెద్ద దేవుడికి పూజలు చేస్తున్న ఆదివాసీలు

సిర్పూర్(యు), జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సిర్పూర్ కార్ ఆత్రం వంశీయుల పెర్సాపేన్(పెద్ద దేవుడు) ఉత్సవాలు మూడు రోజులుగా ఘనంగా కొనసాగుతున్నాయి.సోమవారం పెద్ద దేవుడికి గంగా జలంతో అభిషేకం చేశారు. నైవేద్యం సమర్పించారు. అందరు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. మంగళవారం ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంలోని ఖాతీగూడలోని సేడ్మకి వంశీయులు, చందేకార్ ఆత్రం వంశీయుల పెర్సాపేన్ మహా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఆత్రం వంశీయుల కులగురువు ఆత్రం లింబారావు కటోడ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీగోదారంగనాథస్వామి కల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

కాగజ్‌నగర్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ఆర్ఆర్‌వో కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రీగోదాదేవి రంగనాథస్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. వేద పండితుడు నరహరిశర్మ ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్పీఎం జీఎం ఎంఎస్ గిరి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయకమిటీ సభ్యులు, నిర్వాహకులు, దాతలు, ఆయావార్డులకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల పనితీరుకు క్యూఆర్ కోడ్

- ప్రతీ స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు
- పోలీసుశాఖ వినూత్న ప్రయత్నం
- టైప్ చేయొచ్చు, వాయిస్ ద్వారా చెప్పొచ్చు



బెజ్జూరు పోలీసు స్టేషన్‌లో గోడపై అతికించిన క్యూఆర్ కోడ్

బెజ్జూరు, జనవరి 13(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కానిస్టేబుల్ మొదలు సీపీ లేదా ఎస్పీ వరకు జిల్లాలో వివిధ స్థాయిల్లో పోలీసులు సేవలు అందిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా విధులు నిర్వర్తించే వారు అనేకం. ఈ తరుణంలో ప్రజలు అందించే పిర్యాదులకు రక్షకులు స్పందిస్తున్న తీరు, వారి వ్యవహార శైలి, సేవలు ఎలా ఉన్నాయనేది కీలకం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సేవల స్థాయిని మెరుగుపడాల్సిన తీరుపై దృష్టి కేంద్రీకరించింది. ఇందుకు అనుగుణంగా పోలీసుశాఖ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చింది. తద్వారా జిల్లా లేదా స్టేషన్ పరిధిలో సేవలపై స్పష్టంగా చెప్పే అవకాశం ప్రజలకు దక్కింది.

ఇలా పని చేస్తుంది..

క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే బాషను ఎంచుకోవాలి. ఆ తరువాత పేరును, జెండర్, ఫోన్ నెంబర్, ఈ మెయిల్ అడుగుతుంది. ఆ తరువాత ఫీడ్‌బ్యాక్ కేటగిరీని క్లిక్ చేయాలి. అక్కడ పిటిషన్, ఎఫ్ఐఆర్, పాస్‌పోర్ట్ ధ్రువీకరణ, ఈ చలానా ఇతర ఆప్షన్లు ఉంటాయి. వాటిలో మనకు కావాల్సిన ఆప్షన్ ఎంచుకోవాలి. పోలీసుస్టేషన్‌కు ఎందుకు వెళ్లారో ఆప్షన్ ఎంచుకోవాలి. తరువాత పిటిషనర్ ఐడీ, తేదీ, పోలీసు స్టేషన్ పేరును ఎంచుకోవాలి. అప్పుడు ఆయా పోలీసుస్టేషన్‌లో మీకు అందిన సేవలపై ర్యాంకింగ్ ఇవ్వాలి. అక్కడ నాలుగు ప్రశ్నలుంటాయి. ఒక్కో దానికి ఐదు రేటింగ్స్ ఉంటాయి. పోలీసు స్టేషన్‌లో మిమ్మల్ని ఎలా రిసీవ్ చేసుకున్నారు? మీ పిర్యాదుపై ఎలా స్పందించారు? పోలీసులు సేవలు ఎలా అందించారు? చివరగా పోలీసుల తీరుపై ఏ మేరకు సంతృప్తి చెందారనే విషయాలపై రేటింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత వంద పదాలకు మించకుండా మీ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చు.

అందరికీ అందుబాటులో..

క్యూఆర్ కోడ్‌పై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని పోలీసుశాఖ నిర్ణయించింది. అన్ని పోలీసు స్టేన్ల ముందు దీనిని ఏర్పాటు చేయనున్నారు. మొబైల్‌లో యాప్‌ను కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను తెలుపడంతోపాటు ఎఫ్ఐఆర్, ఈ చలానా, పిర్యాదులకు సంబంధించిన స్థితిని కూడా తెలుసుకునే అవకాశం ఉంటుంది.

మార్పునకు నాంది..

జిల్లాల్లో ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో ఐదుచోట్ల క్యూఆర్ కోడ్‌లను అందుబాటులోకి తెచ్చారు. స్టేషన్ పరిధిలో ఎస్‌హెచ్‌వో, ఎస్ఐ, ఏఎస్ఐ, రిసెప్షన్ గదుల వద్ద, స్టేషన్ బయట స్టిక్కర్లను అతికించారు. అన్ని స్టేషన్ల పరిధిలో వీటిని ప్రదర్శిస్తున్నారు. ప్రజాభిప్రాయం ఆధారంగా ఆయా స్టేషన్‌లకు పనితీరుపై ర్యాంకులను కేటాయించే అవకాశం ఉంది. సిబ్బందికి కౌన్సెలింగ్ చేసి అంతిమంగా సేవల్లో మార్పు తీసుకురానున్నారు.

స్పష్టంగా తెలియజేయండి..

- ప్రవీణ్‌కుమార్, ఎస్సై, బెజ్జూరు



అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో క్యూఆర్ కోడ్‌లను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పోలీసుల పనితీరును స్పష్టంగా తెలియజేయాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసుల లక్ష్యం.

చెక్కు అందజేత

మందమర్రిరూరల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : సారంగపల్లి గ్రామంలో శెట్టి సుగుణకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును సోమవారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. మాజీ సర్పంచు కమల్ మనోహర్‌రావు, నాయకులు రాజయ్య, అబ్బు, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల విడుదల

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్లను సోమవారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎమ్మెల్యేకు పూల మొక్క ఇచ్చి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం నాయకులు సుమిత్, గోవర్ధన్, శ్రీనివాస్, రాజు, ప్రణయ్, మోను, అఖిల్, సుజాత, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

జన్నారంలో..

జన్నారం: రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతనసంవత్సరం క్యాలెండర్లను సోమవారం ఎస్ఐ రాజవర్ధన్ విడుదల చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు భాస్కర్, లింగన్న, సమితి సభ్యులు గోపాల్, శ్రీనివాస్, భూమారెడ్డి, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



క్లర్కుల సమస్యలను పరిష్కరిస్తాం

శ్రీరాంపూర్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): క్లర్కుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శి ముష్కె సమ్మయ్య, జీఎంచర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీలో సోమవారం క్లరికల్ సబ్‌కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, పిట్‌లెవల్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం నూతనకమిటీని నియమించారు. ఓసీపీ క్లరికల్ పిట్‌కార్యదర్శిగా కట్ల రమేష్, సహాయకార్యదర్శిగా కొరిమి సుకన్యను ఎన్నుకున్నారు. సమావేశంలో పీఓఏ వెంకటస్వామి, క్లరికల్ పిట్‌కార్యదర్శి జిల్లాల రవి, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, మహిళా ప్రతినిధి సరోజ, క్లర్కులు పాల్గొన్నారు.

పదోన్నతులు ప్రతిభకు తార్కాణాలు

శ్రీరాంపూర్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): పదోన్నతులు ప్రతిభకు తార్కాణాలు అని ఆర్కే7గనిఇన్‌చార్జి మేనేజర్ సంతోష్‌రావు అన్నారు. కేటగిరి పదోన్నతులు పొందిన 34మంది ఉద్యోగులకు సోమవారం ఆయన పదోన్నతి పత్రాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రతికార్మికుడు కష్టపడి పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం 2025క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కొట్టెకిషన్‌రావు, వెంటిలేషన్ అధికారి జగదీష్‌రావు,పిట్‌కార్యదర్శిమారపల్లిసారయ్యతదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న జీఎం

మందమర్రి టౌన్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ చెస్‌పోటీల్లో రాణించి మన రాష్ట్రానికి మంచిపేరు తేవాలని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఉమ్మడికరీంనగర్, ఆదిలాబాద్ చెస్‌పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా బహుమతి ప్రదానోత్సవానికి హాజరైన ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో చెస్‌అభివృద్ధికి కృషిచేస్తున్న కనకయ్య, సిరాజ్‌ఉర్ రహెమాణ్ సేవలు అభినందనీయమన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతకు పదివేల నగదు బహుమతిని అందజేశారు. కన్సోలేషన్ బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకుడు కనకయ్య, కొప్పుల సత్తి, నర్సింహచార్యులు, కృష్ణ చైతన్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ పటిష్టతే లక్ష్యం

మందమర్రి టౌన్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): ఐఎన్టీయూసీ పటిష్టతే తమ లక్ష్యమని ఆ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ తెలిపారు. సోమవారం ఆయన మందమర్రిలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల10,11తేదీల్లో విజయవాడలో జరిగిన జపాన్ ఇంటర్నేషనల్ అండ్ లేబర్ ఫౌండేషన్ నిర్వహించిన సదస్సులో తనను ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్‌గా ఎంపిక చేశారని తెలిపారు. సింగరేణిలో రానున్న ఎన్నికల్లో ఐఎన్టీయూసీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. అనంతరం ఆయనను యూనియన్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు

మందమర్రి టౌన్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): యూనియన్ నిబంధనలు ఉల్లంఘించినా, వ్యతిరేకంగా వ్యవహరించినా క్రమశిక్షణ కమిటీ చర్యలకు బాధ్యులవుతారని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల సలహామండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ అన్నారు. శనివారం గోదావరిఖనిలోని యూనియన్ కార్యాలయంలో క్రమశిక్షణకమిటీ అధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల హక్కుల కోసం క్రమశిక్షణ కమిటీ నేతృత్వంలో భవిష్యత్ పోరాటాలు ఉంటాయని తెలిపారు. యూనియన్ పటిష్టతకు సంబంధించి కూడా క్రమశిక్షణ కమిటీ రూపొందించే విధానాలతోనే తాము ఏకీభవిస్తామన్నారు.

జోరుగా కోడి పందేలు

5వ పేజీ తరువాయి

రూ.59వేల పై చిలుకు నగదు, నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల ఉక్కుపాదం....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోడి పందేల స్థావరాలపై టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు దాడులు జరుపుతున్నారు. కోటపల్లి మండలంలోని ప్రాణహిత సరిహద్దు గ్రామాల్లో కోడి పందేలు జోరుగా సాగుతుండగా, స్థావరాలపై పోలీసులు దాడులతో వెలుగులోకి వచ్చాయి. ప్రాణహిత తీరం వెంట తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన వ్యక్తులు ప్రత్యేకంగా స్థావరాలు ఏర్పాటు చేసుకుని పందెం కాస్తున్నట్లు సమాచారం. భీమారం మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులను గతంలో కోడి పందాలు ఆడిన సంఘటనలో పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల కోడి పందెం స్థావరాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్థావరాలపై దాడులు నిర్వహించడంతోపాటు పాత నేరస్థులను బైండోవర్ చేయడం ద్వారా కోడి పందాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నారు. అయినా పోలీసుల కళ్లుగప్పి పందెం రాయుళ్లు తమ పనిని కానిస్తున్నారు.

కోడి పందేలు నేరం: మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్



సంక్రాంతి పండుగ పేరుతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేదిలేదు. కోళ్ల పందాలు ఆడటం చట్ట విరుద్ధం. పందే లు కాసే వారు జైలుకు వెళ్లక తప్పదు. పందెం రాయుళ్ల ఆటకట్టిం చేందుకు ప్రత్యేక పోలీసు పార్టీలు అప్రమత్తంగా ఉన్నాయి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే శిక్ష తప్పదు. పాత నేరస్థులను ముందస్తు బైండోవర్ చేయడం ద్వారా కోడి పందాలను నివారించే చర్యలు చేపడుతున్నాం.

రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల క్షేత్ర సంఘటన మంత్రి దోనూరి రాము పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాలలో నిర్వహించిన భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా సమావేశంలో మాట్లాడారు. రైతులను చిన్న చూపు చూస్తే ఆకలిచావులు పెరుగుతాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చి నష్టపోతున్నా పంటలను పండించడం రైతులు ఆపరని పేర్కొన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, నాయకులు శ్రావణ్‌రావు, ప్రకాష్‌రావు, రవీందర్‌రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

పేపర్ బాయ్స్‌కు సన్మానం

మంచిర్యాల క్రైం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పేపర్‌బాయ్స్ దినోత్సవం సందర్భంగా వాసవి విజయం టీచర్ల ఆధ్వర్యంలో సోమవారం పలువురు పేపర్ బాయ్స్‌ను సన్మానించారు. నిత్యం తెల్లవారుజామున ఇంటింటికి వెళ్లి పత్రికలను అందజేసే పేపర్ బాయ్స్‌ను గుర్తించి సత్కరించామని క్లబ్ జోనల్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ తెలిపారు. వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ సేవ వెంకటేశ్వర్లు, వైస్ గవర్నర్ పుల్లూరి బాల్మోహన్, రీజియన్ సెక్రెటరీ ప్రవీణ్, వాసవి విజయం టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు కాసం మల్లికార్జున్, కార్యదర్శి నూక సురేష్, కోశాధికారి కృష్ణమోహన్, ఉపాధ్యాయులు వల్లపు సుగుణాకర్, మంచాల శంకర్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయాలి

నస్పూర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలైన రెడ్డి కులస్తులకు ఆర్థికంగా, విద్యాపరంగా సహాయ సహకారాలను అందించాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. నస్పూర్ మున్సిపాలిటీ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను సీతారాంపల్లి రోడ్డులోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షుడు అనుమాండ్ల వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు మోతె రాఘవరెడ్డిలు మాట్లాడారు. రెడ్డి కులస్థుల్లోనూ పేదలు ఉన్నారన్నారు. జిల్లా కార్యదర్శి గొట్టం తిరుపతి రెడ్డి, గౌరవ సలహాదారులు సురేందర్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కోశాధికారి చెరుకు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, పుప్పిరెడ్డి బాపురెడ్డి, పాల్గొన్నారు.

భోగి మంటలు.. రంగవల్లులు



మంచిర్యాలలో భోగి మంటలు వేస్తున్న ప్రజలు

5వ పేజీ తరువాయి

అధ్యక్షుడు గట్టయ్య, ప్రధాన కార్యదర్శి మార్కండేయ, శ్రీధర్, సుధీర్, వెంకటేష్, శంకర్, సాగర్, సురేందర్, మధు, పాల్గొన్నారు. ఐబీ చౌరస్తాలోని మెడిమార్ట్ ఫార్మసీ ఆధ్వర్యంలో అల్ఫోర్ జూనియర్ కళాశాల మైదానంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు అందమైన ముగ్గులు వేశారు. విజేతలకు వెండి నాణాలను మెడిమార్ట్‌ఫార్మసీ అధినేత రమేష్, మహేష్, చంద్రశేఖర్, వంశీకృష్ణలు అందజేశారు. ఇందిరానగర్‌లో మున్సిప ల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముకేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. భోగి మంటలు వేసి సంబరాలు నిర్వహించారు.

మంచిర్యాల కలెక్టరేట్, (ఆంధ్రజ్యోతి): కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో రెడ్డి కాలనీలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పెద్దలు, పిల్లలు సంప్రదాయ దుస్తుల్లో భోగి మంటలు వేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గౌరవాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు, కృష్ణమూర్తి, అనిల్‌కుమార్, విశ్వే శ్వర్‌రావు, సుదీర్, హన్మంతరావు, సుధాకర్, సుబ్బారావు, పాల్గొన్నారు.

దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): తెలుగు లోగిళ్ల ముంగిట ముచ్చటైన ముగ్గులతో ఆడపడుచుల సందడి మొదలైంది. మూడు రోజుల సంక్రాంతి పండుగలో సోమవారం భోగి పండగను వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున మహిళలు ఇండ్ల ముందు ఆవుపేడ చల్లి అందమైన ముగ్గులు వేసి గొబ్బెమ్మల్లో రేగు పండ్లు పెట్టి పూజలు చేశారు. ముత్తయిదువలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

తాండూర్, (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండ గను పురస్కరించుకుని తాండూర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. 101 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందించారు. పురుషులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. మంగళవారం ఫైనల్ పోటీలు జరగనున్నాయి. పోటీలను సీఐ కుమారస్వామి హాజరై వీక్షించారు. న్యాయ నిర్ణేతులగా మాదారం ఎస్‌ఐ సౌజన్య, సల్వాజీ ఉమా రాణి, లావణ్య, రేఖలు వ్యవహరించారు. కార్యక్ర మంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ మహేందర్ రావు, మాజీ జడ్పీటీసీ దత్తాత్రేయరావు, నిర్వాహకులు మాస వెంకటస్వామి, ఉప్పుట్ల సంతోష్, దుర్గచరణ్, శ్రీనివాస్,రాజేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

భీమిని, (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ పేర్కొన్నారు. వడాలలో మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకొని పోటీలు నిర్వహించడం సంతోషక రమన్నారు. ముగ్గుల పోటీల్లో 20 మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ సెల్వట్ కార్ ప్రమీల, ద్వితీయ పెరుగు నిరోష, తృతీయ వేల్పుల మౌనిక బహుమతులు గెల్చుకున్నారు. పోతు రాజుల రాజయ్య, శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు లక్ష్మణ్, బానేష్, కొండ్ర సాయి, గంగారాం, మహబూబ్, పాల్గొన్నారు.

మందమర్రిరూరల్, (ఆంధ్రజ్యోతి): మండలంలో భోగి పండగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇండ్ల ముందు అందమైన ముగ్గులు వేశారు. ముగ్గులో గొబ్బెమ్మలు పెట్టి రేగుపండ్లు పోశారు. చిన్నారులకు భోగి పళ్లు పోశారు.



చెన్నూరులో పిల్లలకు భోగి పండ్లు పోస్తున్న మహిళలు

చెన్నూరు, (ఆంధ్రజ్యోతి): చెన్నూరు పట్టణం, మండలంలో భోగి పండగ ఘనంగా జరిగింది. ఉదయం భోగి మంటలు వేశారు. మహిళలు ఇండ్ల ముందు ముగ్గులు వేశారు. పలువురు దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు.

నస్పూర్, (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగ తెలుగు వాకిళ్లకు కొత్త శోభను తెచ్చిపెట్టింది. రంగు రంగుల రంగవల్లులతో వాకిళ్లు సరి కొత్త అందాలను తెచ్చాయి. భోగి సందర్భంగా వాకిళ్ళల్లో రంగవల్లులను తీర్చిదిద్దారు. చిన్నారులకు భోగి పండ్లను పోసి ఆశీర్వదించారు. అనంతరం దేవాలయాలకు వెళ్ళి పూజలు చేసి దర్శించుకున్నారు.

లక్షెట్టిపేట, (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలోని 8వ వార్డులో కౌన్సిలర్ రాందేని వెంకటేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కౌన్సిలర్ వెంకటేష్ అంద జేశారు. ఎగ్గడి శ్రీనివాస్, దాందేని రవి, చంద్రమౌళి, గురుమూర్తి, శ్రీనివాస్, చిన్న వెంకటేష్ పాల్గొన్నారు.

పతంగులు, రంగుల కొనుగోళ్లు

మందమర్రి టౌన్, (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. పట్టణంలోని మార్కెట్ సెంటర్లో సోమవారం చిన్నారులు పతంగులను కొనుగోలు చేశారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల మెదానంలో మంగళవారం పతంగుల పోటీలు నిర్వహిస్తున్నారు. పండుగకు సంబంధించి రేగుపండ్లతో పాటు వివిధ దాన్యాలకు విపరీతంగా గిరాకీ పెరిగింది. వాటితో పాటు వాకిల్లలో వేసే ముగ్గులకు సంబంధించి రంగులకు కొనుగోలు చేశారు. ఎటు చూసినా మార్కెట్‌లో ఆయా వస్తువుల కొనుగోలుకు వచ్చిన కుటుంబాలతో కిటకిటలాడింది.

తాండూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పక్కన గ్రౌండ్‌లో, కిష్టంపేట, తాండూర్ బస్టాండ్ ఏరియాల్లో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్ ఆధ్వర్యంలో గాలి పటాలతో సంబరాలను నిర్వహించారు. పిల్లలు, పెద్దలు పతంగులను ఎగురవేశారు. మండల అధ్యక్షుడు విగ్నేష్, ప్రధాన కార్యదర్శి చరణ్, నాయకులు ప్రవీణ్, ప్రశాంత్, సాయికుమార్, సతీష్, అఖిల్, మధుసూదన్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



మందమర్రిలో పతంగులు కొంటున్న యువకులు





భోగి మంటలు వేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు, తాండూర్‌లో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్



లక్షెట్టిపేట సర్కిల్ పరిధిలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రత లకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని సీఐ అల్లం నరేందర్ అన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు?

సీఐ: ప్రజలు పండగను సంతోషం గా జరుపుకోవాలి. ఎవరైనా కోడి పం దేలు నిర్వహిస్తే సహించేది లేదు. కేసు లు నమోదు చేసి కట్టుదిట్టమైన చర్య లు తీసుకొంటాం.

ఆంధ్రజోతి: యువతకు మీరు ఇచ్చే సూచన ఏమిటి?

సీఐ: యువత క్రమశిక్షణతో ఉండాలి. గాలిపటాలు ఎగరవేసే సమయంలో చైనా మాంజా వాడకూడదు. ఈతకు వెళితే లోతైన ప్రాంతాలకు వెళ్ళవద్దు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు. పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటుపడితే మా దృష్టికి తీసుకువస్తే కౌన్సెలింగ్ ఇస్తాం.

ఆంధ్రజ్యోతి: ప్రయాణికులకు ఇచ్చే సూచనఏమిటి?

సీఐ: వాహనం కండీషన్‌లో ఉంచుకోవాలి. రోడ్డు నిబంధనలు పాటించాలి. సీటు బెల్టు ధరించాలి. బైక్‌పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి. రాత్రి సమయంలో ప్రయాణం చేయకపోవడం ఉత్తమం. వాహనాల పత్రాలు వెంట పెట్టుకోవాలి. బస్సుల్లో ప్రయాణించే వారు ఆభరణాలు, డబ్బులను జాగ్రత్తగా చూసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: సైబర్ నేరాల నుంచి ఎలా జాగ్రత్త పడాలి...?

సీఐ: సంక్రాతి పండగ సందర్భంగా సైబర్ నేరగాళ్ళు శుభాకాంక్షల పేరిట లేదా ఏదైనా బహుమతి గెలుచుకున్నారని మెసేజ్, ఫేస్‌బుక్‌లో పోస్టులు పెడితే స్పందించవద్దు. అనుమానాస్పద లింకులు వస్తే పోలీసులకు లేదా 1930కి గానీ 100గానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. - లక్షెట్టిపేట

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం



మందమర్రి వేంకటేశ్వరాలయం, గూడెం సత్యనారాయణస్వామి ఆలయంలో గోదారంగనాథుల కల్యాణం

5వ పేజీ తరువాయి

కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు సముద్రాల లక్ష్మణాచార్యులు, వెంకటరమణాచార్యుల, నరేష్‌చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ, వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశా రు. కళ్యాణం అనంతరం భక్తులు స్వామి దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేంసాగర్‌రావు గోదారంగనాథుల స్వామిలను దర్శించారు. ఆలయ కమిటీ, వికాస తరంగిణి సభ్యులు డీసీసీ అధ్యక్షురాలును సన్మానించారు.

జైపూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ కర్త బల్మూరి అరవిందరావు ఆధ్వర్యంలో కల్యాణం, అనంతరం అన్నదానం నిర్వహించారు. శెట్‌పల్లి రామాలయంలో గోదా రంగనాయకుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

హాజీపూర్, (ఆంధ్రజ్యోతి): గుడిపేటలోని గోవింద క్షేత్రంలో గోదా రంగనాథ కల్యాణాన్ని వేద పండితులు నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు దంపతులు కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గర్మిళ్ల, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గోదావరి నది తీరంలో గల గౌతమేశ్వరాలయం రమా సహిత సత్యనారాయణ స్వామి సన్నిధిలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఆలయ ఫౌండర్ గోపగాని శ్రీధర్, ప్రోగ్రాం చైర్మన్ శ్రీనివాస్, వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ వంశీకృష్ణ, సెక్రెటరీ ప్రవీణ్, సత్యనారాయణ, సురేందర్, మహేష్, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

భీమారం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ నిర్వహణ కమిటీ చైర్మన్ చేకుర్తి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు ప్రవీణ్‌కుమార్ ఘనంగా నిర్వహించారు.

మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వేంకటేశ్వరాలయంలో సోమవారం రాత్రి గోదా దేవి కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ పండితులు అనంతాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం ఘనంగా జరిగింది. జీఎం దేవేందర్ దంపతులు, ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పండితులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

చెన్నూరు, (ఆంధ్రజ్యోతి): జగన్నాథస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథుల కల్యాణాన్ని కన్నుల పండగగా నిర్వహించారు. భాజాభజంత్రీలు, మంగళవాయిద్యాలు, భక్తుల కోలాహలం నడుమ కల్యాణం కమనీయంగా జరిగింది. ఆలయ అర్చకులు మోహనాచారి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. అర్చకులు అజయ్‌చారి, అనిల్‌చారి, భక్తులు పాల్గొన్నారు.



మంచిర్యాల గౌతమేశ్వర ఆలయంలో, నస్పూర్‌లోని వేంకటేశ్వర ఆలయంలో, జైపూర్‌లో గోదారంగనాయకుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కళాకారులకు నంది అవార్డు



చొప్పదండి కిషన్ నంది అవార్డు అందజేస్తున్న ఆదర్శ కళా సమితి నిర్వాహకులు

కాసిపేట, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : ముత్యంపల్లికి చెందిన ఫోక్ సింగర్ చొప్పదండి కిషన్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలో నంది అవార్డుతో జన్నారం ఆదర్శ కళా సేవా సమితి సభ్యులు సత్కరించారు. అవార్డును సినీ గేయ రచయితలు తెల్లం మురళీ, నేర్నా ల కిశోర్, అంత డుపుల రమాదేవి, రేలారే రేలా గాయకుడు రవిలు అందిం చారు. కిషన్ గత 25 సంవత్సరాలుగా ఫోక్ సింగర్‌కు పాటలు పాడుతూ ఎన్నో వేదికల పై అలరించారు. దూంధాం వేదికల పై ఆటాపాటలు ప్రదర్శించి తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్యపరచడంతో అవార్డు అందించారు.

గాయకుడు రాజేందర్‌కు..

దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): లింగాపూర్ గ్రామానికి చెందిన కవి, గాయకుడు గూడ రాజేందర్ ఆదర్శ కళ రత్న నంది అవార్డు అందుకున్నారు. ఆదర్శ కళ సమితి 25వ వార్షికోత్సం సందర్భంగా అధ్యక్షుడు లింగంపల్లి రాజలింగు గాయకుడు గూడ రాజేందర్‌కు నంది పురస్కారం అందజేశారు. సినీ రచయితలు కిషోర్, రమాదేవి, మధు, సంస్థ నిర్వాహకులు లావుడ్యా రమేష్, రాజు, రాజన్న పాల్గొన్నారు.



అవార్డు అందుకున్న గూడ రాజేందర్

గూడెంలో భక్తుల రద్దీ



సత్యదేవుడిని దర్శించుకుంటున్న భక్తులు

దండేపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమి పురస్కరించుకుని గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుంచే తరలివచ్చి ఆలయ సమీపంలోని గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం సత్యదేవున్ని దర్శించుకొన్నారు. భక్తులు కుటుంబ సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

అయ్యప్పస్వామి మందిరంలో ఇరుముడి పూజలు

దండేపల్లి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): గూడెం అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప దీక్షపరులు ఇరుముడి పూజలు చేశారు. 41 రోజులపాటు దీక్షలు చేపట్టిన అయ్యప్ప స్వాములు ఆలయ వ్యవస్థాపకులు చక్రవర్తుల పురుషోత్తమచార్యులచే దీక్ష విరమణ చేశారు. ఆలయంలో ఇరుముడితో పద్దునెట్టాంబడి 18 మెట్ల ద్వారా అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయంలో అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగింది.

నేడు మకరజ్యోతి దర్శనం

గూడెం అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం మకర జ్యోతి దర్శనానికి ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఇరుముడి పూజలు, గణపతి హోమం, స్వామి వారి మహాభిషేకం, మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం కార్యక్రమాలను నిర్వహిస్తామని గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమచార్యులు వెల్లడించారు.


ఘనంగా ఆరుద్రోత్సవం

గర్మిళ్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో సోమవారం ఉదయం ఆరుద్రోత్సవాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. శివ ముక్కోటి ఉత్తర ద్వార దర్శనం ద్వారా విశాలాక్షి సమేత విశ్వనాథస్వామి దర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు సంగనభట్ల నరహరిశర్మ, శ్రీకేశవశర్మ, బాలకృష్ణ శర్మలు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈవో ముక్త రవి, భక్తులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మున్నూరు కాపులు సత్తాచాటాలి

నస్పూర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలల్లో మున్నూరు కాపులు సత్తాచాటాలని మున్నూరు కాపు సంఘం పటే ల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొరిగాం రాజారాం అన్నారు. నస్పూర్‌లో ప్రెస్ క్లబ్‌లో మున్నూరు కాపుల యూత్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి సురేష్ అధ్యక్షతన ఆదివారం ఆత్మీయ సమ్మేళనం, సర్వసభ్య సమావేశం, క్యాలెండర్ ఆవిష్కరించారు. తెలంగాణలో అత్యధిక శాతం మున్నూరు కాపులున్నారన్నారు. కాపుల సంఘం బలోపేతంకు అందరూ కృషి చేయాలన్నారు. నాయకులు పల్లె భూమేష్, తోట శ్రీనివాస్, సీపతి బాబూరావు, నరేండ్ల శ్రీనివాస్, భాస్కర్ల రాజేశం, మైదం రామకృష్ణ, పెంచాల వేణు, దర్ని మధుకర్, పానుగంటి సత్తయ్య, రాజన్న, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
మంగళవారం 14 జనవరి 2025



వైభవంగా గోదారంగనాథుల కల్యాణం



చెన్నూరులో జగన్నాథ స్వామి ఆలయంలో కల్యాణం

దండేపల్లి, జనవరి 13(ఆంధ్రజ్యోతి) భోగి పండుగ పర్వదినం, ధనుర్మాస వ్రతంలో భాగంగా గూడెం సత్యనారాయణస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాయకస్వామి(గోదాదేవి)కల్యాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ముఖ్య అర్చకులు గోవర్ధన రఘస్వామి, సంపత్‌స్వామి, వేదపండితులు నారాయణశర్మ, భరత్ శర్మ ఆధ్వర్యంలో కల్యా ణం ఘనంగా జరిపించారు. స్వామికి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి నిత్యపూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సీని యర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ వేడుకల్లో పాల్గొన్నారు.

నస్పూర్: గోదావరి కాలనీ వేంకటేశ్వర ఆలయంలో గోదారంగనాథుల మిగతా 7వ పేజీలో

భోగి మంటలు.. రంగవల్లులు



దండేపల్లిలో భోగి మంటలు

గర్మిళ్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం భోగి పండగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకు న్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేశారు. మంచిర్యాలలోని 22వ వార్డు ఆదిత్య ఎన్‌క్లేవ్ కాలనీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన భోగి వేడుకల్లో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి మంటల చుట్టూ ఉత్సాహంగా నృత్యాలు చేసి సందడి చేశారు. మహిళలు ఉదయం అందమైన ముగ్గులు వేశారు. పలువురు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాయ్స్ పాఠశాల మైదానంలో భోగి పండగను నిర్వహించారు. భోగి మంటలు వేశారు. (మిగతా 7వ పేజీలో

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



మార్కెట్ ఏరియాలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాల క్రైం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం గోదావరి రోడ్డులో చేపట్టిన మహా ప్రస్థాన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అధికారులను ఆదేశించారు. పనులను పరిశీలించిన అనంతరం మంచిర్యాల మార్కెట్ ఏరియాలో పర్యటించారు. మార్కెట్ ఏరియాలో రోడ్డు విస్తరణ పనులు మంద కొడిగా సాగుతున్నాయని, అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు వెడల్పు కార్యక్రమం పూర్తి చేసి నగర సుందరీకరణ చేపట్టాలని, పండగ సందర్భంలో మార్కెట్ ఏరియాలో ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు పనులు చేపడుతున్నామన్నారు. భూగర్భ మురికి కాలువ ప్రణాళికను ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి అందించామన్నారు. మార్కెట్ రోడ్డు, మెయిన్ రోడ్డు, శ్రీనివాస టాకీస్ రోడ్డు, ఫుట్‌పాత్, భూగర్భ మురికి కాలువల నిర్మాణ పనులను త్వరలో చేపడుతామన్నారు. ప్రతీ ఒక్కరు అభివృద్ధికి సహకరించాలని, పనులకు ఆటంకం కలిగించవద్దని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధిలో బెల్లంపల్లి నియో జకవర్గాన్ని ముందుంచుతానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం 13వ వార్డులో రూ. 20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు, గాంధీనగర్‌లో రూ.50 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఏడాది కాలంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, ఆయా గ్రామాల్లో రహదారులను ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాదరణ పొందుతుందన్నారు. క్యాంపు కార్యాలయంలో పలువురు నాయకులు ఎమ్మెల్యేను కలిసి భోగి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు బండి ప్రభాకర్, నాయకులు నెల్లి రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

లక్షడప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భీమారం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : హైద్రాబాద్‌లో ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ రాజకీయ, కుల సంఘాల నాయకులతో జేఏసీగా ఏర్పడి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు చంద్రశేఖర్, మల్లేష్, సత్యనారాయణ, రవి, రాజ్‌కుమార్, చంద్రయ్య పాల్గొన్నారు.

బుగ్గ ఆలయంలో ఆసిఫాబాద్ జడ్జి పూజలు



బెల్లంపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కన్నాల గ్రామంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆసిఫాబాద్ కోర్టు జడ్జి యువరాజ్ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ సిబ్బంది జడ్జికి స్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. మాసాడి శ్రీదేవి శ్రీరాములు, అర్చకులు పాల్గొన్నారు.

నియామకం

గర్మిళ్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఓయూ జేఏసీ, టీఎస్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన చేరాల వంశీ నియమితులయ్యారు. జేఏసీ చైర్మన్ దుర్గం భాస్కర్, వైస్ చైర్మన్ రామగిరి శేఖర్‌లు ఉత్తర్వులు జారీ చేశారు.వంశీతో పాటు జిల్లా చైర్మన్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జోరుగా కోడి పందేలు

- స్థావరాలపై పోలీసుల నజర్
- పందెం ఆడుతున్న పలువురి అరెస్ట్
- తహసీల్దార్‌ల ఎదుట పాత నేరస్థుల బైండోవర్
- సంక్రాంతి వేళ పందెం కోళ్లకు వేలల్లో గిరాకీ



మంచిర్యాల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాలో కోడి పందాల జోరు కొనసాగుతోంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పందేలు ఆడుతూ ఆదివారం పలువురు పందెం రాయుళ్లు పోలీసులకు పట్టుబడ్డారు. కోడి పందేల బెట్టింగులు జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. అయితే కోళ్ల పందేల స్థావరాలపై రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు దృష్టి సారించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బెట్టింగులు సాగుతున్నాయన్న నిర్ధారణకు వచ్చిన అధికారులు దాడులు జరుపుతున్నారు.

విస్తరిస్తున్న కోడి పందేలు....

జిల్లాలో కోడి పందేల జోరు క్రమంగా విస్తరిస్తోంది. నెన్నెల, వేమనపల్లి, కోటపల్లి మండలం నాగంపేట, బొప్పారం, కన్నెపల్లి, జన్నారం, హాజీపూర్ మండలాల్లో కోడి పందేల స్థావరాలు ఉండగా పెద్ద ఎత్తున బెట్టింగులు సాగుతున్నట్లు తెలుస్తోంది. స్థావరాల వద్ద విందులు చేసుకుంటున్న పందెం రాయుళ్లు బెట్టింగులు కాస్తున్నట్లు సమాచారం. లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 12న కోటపల్లి మండలంలో జరిగిన పోలీసు దాడుల్లో ఏడుగురు పందెం రాయుళ్లు పట్టుపడగా, 10 కోళ్లు, మొబైల్ ఫోన్లు,

మిగతా 7వ పేజీలో..

పందెం కోళ్లకు వేలల్లో గిరాకీ..

సంక్రాంతి పండుగ సందర్భంగా పందెం కోళ్లకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో కోళ్ల కొనుగోళ్లు అధికంగా జరుగుతున్నట్లు సమాచారం. ప్రత్యేక ఆహార పదార్థాలతో పెంచుతున్న కోళ్ల పెంపకం దారులు ఒక్కో పుంజుకు రూ.3 వేల నుంచి 10వేల వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. బెట్టింగులు పెద్ద మొత్తంలో జరుగుతుండగా ఆ మేరకు కోళ్లపై పెట్టుబడి పెట్టేందుకు పందెం రాయుళ్లు వెనుకడుగు వేయడం లేదని తెలుస్తోంది.

సంక్రాంతి వచ్చే.. సందడి తెచ్చే..

దండేపల్లి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): ఇం డ్లలో పంట రాశులు.. వేకువజాము నుంచే హరినామా కీర్తనతో హరదాసులు... డూడూ బసవన్నల ఆగమనం... రంగురంగుల రంగవల్లులు.. గొబ్బెమ్మల కను విందు.. యువతుల కోలాహలం.. గాలిపటాలు.. పిండి వంటలు వెరసి..





లక్ష్మీదేవికి స్వాగతం పలికే శుభఘడియాలతో సంక్రాంతి పండుగ రానే వచ్చింది. పండిన పంట చేలు తెచ్చిన దిగుబడులతో రైతుల కళ్లలో కనిపించే కొత్త కాంతికి సిసలైన ప్రతీక సం క్రాంతి. వేడుకలు జరుపుకునేందుకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు..

సంక్రాంతి పండుగ ప్రత్యేకతేమిటి..?

మకర సంక్రాంతి రోజున సూర్యుడు మకరరాశిలో ప్రవేశిస్తాడు. ఈ రోజున దక్షిణాయనం ముగిసి ఉత్తరాయణం పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఈరోజున స్వర్గ వాకిళ్లు తెరుస్తారని ప్రజల నమ్మకం. బెల్లం, గుమ్మడి కాయలు దానమిస్తారు. పితృదేవతలకు తర్పణాలు వదులుతారు. అలాగే ఇంటిముందు తీరొక్కరంగుతో ముగ్గులు వేస్తారు.

సంక్రాంతి రోజున దానధర్మాలు..

మకర సంక్రాంతి పర్వదినం రోజున పుణ్యదినాన దానధర్మాలు చేసే జన్మజన్మల దారిద్య్ర బాధలు తొలగిపోతాయని ప్రజల విశ్వాసం. సంక్రాంతి రోజున మహిళలు పూలు, పసుపు, కుంకుమ. పండ్లను దానం చేయడం ద్వారా సకల సంపదలు కలుగుతాయని పెద్దలు చెబుతారు. మహారాణిలా ముందు భోగి, వెనుక కనుమ వెంట వెనుకుని ,చెలికత్తెల మధ్య రాకుమారైలా సంక్రాంతి వస్తుండంటారు.

అవుట్ సోర్సింగ్ కార్మికుల వినూత్న నిరసన



ఆసుపత్రి ఎదుట నిరసన తెలుపుతున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులు

బెల్లంపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మి కులు ఆకులు తింటూ నిరసన తెలిపారు. సీఐటీ యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణ, రంజిత్ కుమార్‌లు మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సిం గ్ కార్మికులకు యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని, వేతనాల చెల్లింపుల విష యంలో అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయం అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అధికారు లు స్పందించి పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలను చెల్లించడంతో సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. లేకుంటే ఈ నెల 20న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తా మని పేర్కొన్నారు. శ్రీనివాస్, దేవదాస్, పాల్గొన్నారు.

వేతనాలు రాక ఇబ్బందులు

మందమర్రిరూరల్, (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య పేర్కొన్నారు. నవంబర్ నుంచి జనవరి వరకు వేతనాలు రాలేదని, పండగ పూట పస్తులుండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం వేతనాలను విడుదల చేయాలని కోరారు.

వేలాలలో గిరి ప్రదక్షిణ

జైపూర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): వేలాల గ్రామంలో గట్టు మల్లన్న గుట్టమీద సోమవారం చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరాం మహారాజ్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చారు. మంచి ర్యాల బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడంతో వివిధ ప్రాం తాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీరామ పాదుకలతో భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. భక్తుల శివనామస్మరణతో గుట్ట పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న అర్చకులు సురేష్ ఆత్మరాం మహారాజ్







